ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 2 లక్షల 91 వేల 159 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభకు సమర్పించింది.
2. రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని వ్యాఖ్యానించారు.
3. రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చేసిన విమర్శలు - బిజెపి ఎజెండాతో చేతులు కలిపే వ్యూహంలో భాగంగా కనిపిస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.
4. తెలంగాణాకు నిధులు కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు ప్రకటించారు.

------

**TG BUDGET**

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 2 లక్షల 91 వేల 159 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వార్షిక బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభకు సమర్పించింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క శాసనసభలో ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టగా

శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు శాసనమండలికి బడ్జెట్ ను సమర్పించారు. గత ఏడాది డిశంబర్ లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి మొదటి బడ్జెట్ ఇదే. సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే వ్యవసాయ సంబంధిత రంగాలకు బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించినట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. ఇందులో మొత్తం 2 లక్షల 20 వేల 945 కోట్ల రూపాయలను రెవెన్యూ వ్యయంగానూ, 33 వేల 487 కోట్ల రూపాయలను మూలధన వ్యయంగానూ ప్రతిపాదించారు. కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 2 లక్షల 75 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి - జి ఎస్ డి పీ ప్రస్తుత ధరల ప్రకారం 14 లక్షల 63 వేల 963 కోట్ల రూపాయలుగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే 11.9 శాతానికి పైగా వృద్ధిని నమోదు చేసిందని, ఇది జాతీయ స్థాయి కంటే ఎక్కువ వుందని చెప్పారు. రాష్ట్రం గత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధిని నమోదు చేసిందని, ఇది జాతీయ స్థాయి వృద్ధి 7.6 శాతం కంటే స్వలంగా తక్కువని పేర్కొన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయ రంగానికి 72 వేల 659 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి కేటాయించారు. షెడ్యూల్డు కులాల సంక్షేమం కోసం 33 వేల 124 కోట్ల రూపాయలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం కోసం 17 వేల 56 కోట్ల రూపాయలు, విద్యా రంగానికి 21 వేల 292 కోట్ల రూపాయలు, బీసీల సంక్షేమానికి 9 వేల 200 కోట్ల రూపాయలు, విద్యుత్ రంగానికి 16 వేల 410 కోట్ల రూపాయలు, ఆరోగ్య రంగానికి 11 468 కోట్ల రూపాయలు, హైదరాబాద్ నగరాభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు, రోడ్లు, భవనాల అభివృద్ధికి 5 వేల 790 కోట్ల రూపాయలు, మైనారిటీల సంక్షేమానికి 3 వేల కోట్ల రూపాయలకు పైగా, పరిశ్రమల రంగానికి 2 వేల 762 కోట్ల రూపాయలు, అడవులు, పర్యావరణ రంగానికి 1 వెయ్యి 64 కోట్ల రూపాయలు, శాంతిభద్రతల విభాగానికి 9 వేల 564 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆర్థికమంత్రి తెలిపారు.

**EoM**

**KCR**

బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖరరావు - రాష్ట్ర బడ్జెట్‌పై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. వాస్తవానికి దూరంగా ఈ బడ్జెట్ ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర బడ్జెట్ పై చంద్రశేఖరరావు మీడియాతో మాట్లాడుతూ - బడ్జెట్‌లో పస లేదని, కొత్త పథకాలను ప్రవేశపెట్టడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సమగ్ర అవగాహన లేకుండా బడ్జెట్‌ను రూపొందించారని, బడ్జెట్‌లో కొత్తదనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలు లేవని కూడా విమర్శించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఈ ప్రభుత్వ తీరు ఉందని, ప్రతిపాదిత ఐటీ విధానంలో చెప్పుకోదగిన లోటుపాట్లున్నాయని అన్నారు.

**PN**

**SEETHAKKA**

నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై-మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు స్పందించకపోవడాన్ని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. శాసనసభలో రాష్ట్ర బడ్జెట్‌పై, విలేకరుల సమావేశంలో, చంద్రశేఖర్‌రావు చేసిన విమర్శలకు పొంతన లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌పై చంద్రశేఖర్‌రావు మౌనంగా ఉండి, రాష్ట్ర బడ్జెట్‌పై చర్చించడం విచిత్రంగా ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై చంద్రశేఖర్ రావు చేసిన విమర్శలు - బిజెపి ఎజెండాతో చేతులు కలిపే వ్యూహంలో భాగంగా కనిపిస్తున్నాయని సీతక్క విమర్శించారు.

**PN**

ఉత్తమ్

2024-25 రాష్ట్ర బడ్జెట్‌ను - రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వాగతించారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా మార్చేందుకు బడ్జెట్ స్పష్టమైన విజన్‌ను కనపరుస్తోందన్నారు. ముఖ్యమైన బడ్జెట్ కేటాయింపులు, స్పష్టంగా రూపొందించిన ప్రాజెక్టులు ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించేలా హైదరాబాద్ నగరవాసుల జీవన నాణ్యతను పెంపొందించే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

- పిఎన్

**SC – LOK ADALAT**

సుప్రీంకోర్టు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగానికి - లోక్ అదాలత్‌లు, ప్రజా కోర్టులు వెన్నెముక వంటివని - సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. సాధారణంగా న్యాయస్థానం వెలుపల వివాదాలను పరిష్కరించడంలో - లోక్ అదాలత్‌లు కీలక పాత్ర పోషిస్తాయని జస్టిస్ ఖన్నా అన్నారు. ఆకాశవాణికి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో, జస్టిస్ ఖన్నా ఈ నెల 29 నుండి వచ్చే నెల 3 వరకు జరగబోయే ప్రత్యేక లోక్ అదాలత్‌లో పాల్గొనవలసిందిగా న్యాయవాదులను కోరారు. సుప్రీంకోర్టు - మారుమూల ప్రాంతాల్లో నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం కూడా ప్రవేశపెడతామని జస్టిస్ ఖన్నా తెలియచేశారు.

- **NSD**

**మేయర్**

రాష్ట్ర బడ్జెట్ లో జి హెచ్ ఎం సి సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం 3 వేల 65 కోట్ల రూపాయలు కేటాయించిన నేపథ్యంలో జి హెచ్ ఎం సి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమానంగా బడ్జెట్ లో కేటాయింపులు జరపడం మంచి పరిమాణమమని అన్నారు.

-పిటిసి, హైదరాబాద్

**BRS**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు ఈరోజు ప్రకటించారు. తెలంగాణకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జంతర్ మంతర్ వద్ద 'ఆమరణ నిరాహారదీక్ష'లో తనతో కలిసి పాల్గొనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను కోరిన ఒక రోజు తర్వాత తారక రామారావు ఈ ప్రకటన చేశారు.

**PN**

## MAOISTS

కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దుల్లోని అడవుల్లో ఈరోజు పోలీసులతో జరిగిన ఎన్ కౌంటర్లో నిషేధిత గ్రూపు నక్సలైట్ ఒకరు మరణించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని దామరతోటు – రంగాపురం వద్ద గ్రేహౌండ్స్ దళాలు ప్రత్యేక పోలీసు బృందం గాలింపు జరుపుతుండగా ఈ ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. మరణించిన నక్సలైట్ ను ములుగు జిల్లా ఘనపూర్ మండలం, బుద్ధవరం గ్రామానికి చెందిన అశోక్ గా గుర్తించారు.

**PTC/BHK**

## KAVITHA

మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, భారత రాష్ట్ర సమితి నాయకురాలు కవిత, ఇతర నిందితుల జ్యుడీషియల్ కస్టడీని - ఢిల్లీ కోర్టు ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించింది. మనీలాండరింగ్, ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కూడా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా పొడిగించారు.

డెస్క్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 25th JULY, 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**TG BUDGET:** The State government presented its full-fledged budget for the financial year 2024-25 with a proposed expenditure of 2 lakh 91 thousand 159 crore rupees in the Assembly today. Deputy Chief Minister and Finance Minister Mallu Bhatti Vikramarka presented the annual budget while Legislature Affairs Minister D Sridhar Babu presented it in Legislative Council. This is the first full-fledged budget after Congress government assumed power in the State in December last. The finance minister stressed on welfare, infrastructure development and fiscal discipline while allocating major share to Agriculture and its allied sectors. The total outlay includes a total revenue expenditure of two lakh 20 thousand 945 crore rupees and a capital expenditure of 33 thousand 487 crore rupees. In his speech, the finance minister said State government aimed at tackling the financial challenges inherited from the previous